శుక్రవారం
21 మార్చి 2026
సంపుటి: 02 సంచిక:359
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## షర్మిల పిల్లలకు జగన్ అన్యాయం

షర్మిలకు ఇచ్చింది వాటా కాదు.. డివిడెండ్ మాత్రమే
ఆస్తుల పంపకం జరగలేదు



2 లో

సర్‌ప్రైజ్ ఇస్తామని చెప్పిన గంటల్లోనే

## ఇరాన్ సైనికాధికారి మృతి



2 లో

# నాటోపై ట్రంప్ కస్సుబుస్సు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాటో సభ్యదేశాల వ్యవహారశైలిపై అసహనం వ్యక్తంచేశారు. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు కలిసి రావాలన్న ఆయన విజ్ఞప్తిని పట్టించుకోకపోవడంపై ఆయన చిర్రుబుర్రలాడారు. పిరికివాళ్లంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు పెట్టుకుంటానని హెచ్చరిస్తూ ట్రూత్ సోషల్‌లో ఆయన శుక్రవారం ఓ పోస్ట్ పెట్టారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడి నేపథ్యంలో చమురు రవాణాకు జీవనాడి నాటి లాంటి హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ అవాంతరాలు సృష్టిస్తోంది. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. కొన్ని దేశాలు చమురు, గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను తిరిగి తెరిపించేందుకు వివరాలు 2లో..



# మొజ్తాబా బతికే ఉన్నారు!

### ఆయన మతపరమైన బోధనలు చేస్తున్న వీడియోను విడుదల చేసిన ఐఆర్‌ఐబీ

టెహ్రాన్, మార్చి 20: ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ బతికే ఉన్నట్లు ఇరాన్ ఓ వీడియోనూ విడుదల చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఇటీవల వస్తున్న వదంతులకు చెక్ పెట్టింది. ఇరాన్ అధికారిక మీడియా ఐఆర్‌ఐబీలో ఖమేనీ వీడియో ప్రసారం అయ్యింది. సుప్రీం నేత కొంతమందికి మతపరమైన బోధనలు చేస్తున్నట్లు ఆ వీడియోలో ఉంది. అయితే, ఈ వీడియో ఎప్పటిదనే విషయాన్ని మాత్రం స్పష్టం చేయలేదు వివరాలు 2లో..



### ఇంధన రిఫైనరీల

# రిపేర్‌కు ఐదేళ్లు

**ఇరాన్ దాడులతో 17 శాతం ఎన్ఎల్‌జీ ప్లాంట్లు దెబ్బ**

**మరమ్మతులకు 26 బిలియన్ డాలర్లు అవసరం**

**ఖతర్ ఎనర్జీ సీఈవో సాద్ అల్-కాబీ**



దోహ, మార్చి 20: దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదిలాంటి ఇంధన ఉత్పత్తి క్షేత్రాలపై ఇరాన్ చేసిన దాడుల వల్ల ఖతర్‌కు భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ దాడుల కారణంగా లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) ఎగుమతుల్లో 17 శాతం వరకు ఉత్పత్తి చేసే కేంద్రాలు దెబ్బతిన్నాయని ఖతర్ ఎనర్జీ సీఈవో సాద్ అల్-కాబీ వెల్లడించారు. వాటిని రిపేర్ చేయడానికే మూడు నుంచి ఐదేళ్లు పడుతుందని తెలిపారుఖతర్ ఈ తరహా దాడులు జరుగుతాయని తాను కల లో కూడా ఊహించలేదని, ముఖ్యంగా రంజాన్ మాసంలో తమ సోదర దేశం ఈ వి ధంగా చేస్తుందని అనుకోలేదని ఖతర్‌ఎనర్జీ సీఈవో పేర్కొన్నారు. ఎల్ఎన్ సరఫరాలకు సంబంధించి ఇటలీ, బెల్జియం, దక్షిణ కొరి యా, చైనాలతో కుదుర్చుకున్న ఒప్పందాలపై ప్రభావం పడే వివరాలు 2లో..

## పెట్రోల్, డీజిల్‌కు లోటు రానివ్వొద్దు

### సీఎం చంద్రబాబు



అమరావతి,: రాష్ట్రంలో ఎల్పీజీ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్‌జీ, ఈవీ, ఇతర మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినక ముందే అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఎల్పీజీ సరఫరాలో విద్యా సంస్థలు, ఆలయాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పెట్రోల్, డీజిల్, ఎరువులకు లోటు రాకుండా కేంద్రంతో మాట్లాడాలన్నారు. మరోవైపు అకాల వర్షాలతో పంట నష్టంపై కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్నారు. 12 జిల్లాల్లో మొక్కజొన్న, వరి, మినపకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. దీని విలువ దాదాపు రూ.40 కోట్లుగా ఉంటుందని అన్నారు. 9 జిల్లాల్లో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, బత్తాయి, నిమ్మకు నష్టం వాటిల్లిందని, దీని విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేసినట్లు చెప్పారు.



## పెరిగిన 'పవర్' పెట్రోల్ ధర

న్యూఢిల్లీ: ప్రీమియం పెట్రోల్ రకాల ధరలు లీటరుకు సుమారు రూ. 2 నుండి 2.3 వరకు పెరిగాయి. లీటర్ పై పవర్ పెట్రోల్ ధర రూ. 2.35 పెంచినట్లు చమురు సంస్థలు వెల్లడించాయి. కాగా, సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం యథాతథంగానే ఉన్నాయని అధికారులు ప్రకటించారు. గల్ఫ్ యుద్ధంప్రభావంతో పవర్ పెట్రోల్ ధరలు పెరిగాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, పెరుగుతున్న ప్రపంచ ముడి చమురు ధరలు, సరఫరా ఆందోళనలతో ప్రీమియం ఇంధన ధరల పెరుగుదలను ముడిపెడుతున్నారు. భారత్ తన ముడి చమురు అవసరాలలో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచ మార్కెట్లో ధరల పెరుగుదల, అలాగే మారకం రేట్ల వివరాలు 2లో..

## సేలంలో ఘోర రోడ్డు ప్రమాదం


**ఎనిమిది మంది మృతి**

చెన్నై,,: కోయంబత్తూరు నుండి సేలం వెళ్తున్న ఒక ప్రభుత్వ బస్సు ఉత్తమశోలపురం సమీపంలోని అరియనూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. తమిళనాడు రాష్ట్ర రవాణా సంస్థ కు చెందిన ఒక బస్సు అదుపు తప్పి, ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. కోయంబత్తూరు నుండి సేలంకు 40 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు, తన లేన్ నుండి పక్కకు తప్పుకుని, మధ్య విభజన రేఖను దాటి, ఎదురుగా వివరాలు 2లో..



### రంజాన్ మాసం..

# దాన ధర్మాలకు అంకితమైన కాలం



**: గవర్నర్ అబ్దుల్ నజీర్**

అమరావతి : పవిత్ర రంజాన్ మాసం భక్తి, ఉపవాసం, దానధర్మాలు, ఆత్మపరిశీలనకు అంకితమైన కాలంగా గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ముగింపును సూచించే ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వాసం, న్యాయం, కరుణ, నైతిక ప్రవర్తనల ప్రాముఖ్యతపై పవిత్ర ఖురాన్ అందించిన బోధనలు, యుగయుగాలుగా సమాజాన్ని తీర్చిదిద్దుతూ వస్తున్నాయన్నారు. ముస్లిముల జీవితాల్లో ఆనందం నింపాలి : సిఎం చంద్రబాబపవిత్ర రంజాన్ పర్వదినం ముస్లిం సోదర, సోదరీమణుల జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. రంజాన్ సందర్భంగా వివరాలు 2లో..

# యుద్ధం నీడలో రంజాన్ వేడుకలు

**-- ఆశ్రయాలే పండగ ప్రదేశాలు**

**-- పశ్చిమాసియాలో శిథిల భవనాల మధ్యే ప్రార్థనలు**

**-- ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనాలో మసీదు మూసివేత**

టెహరాన్, గాజా : పశ్చిమాసియా అంతటా దాడులు, ప్రతిదాడులతో ఉద్రిక్తంగా ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో పవిత్ర రంజాన్ వేడుకలు జరిగాయి. ఘర్షణలు, బాంబుల మోతలతో శిథిలాల మధ్యే రంజాన్ (ఈద్ అల్-ఫితర్) జరుపుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అనేక దేశాల్లో భక్తులు ప్రార్థనల కోసం పెద్ద మసీదులకు చేరుకోగా, పాలస్తీనాలోని గాజాలో కుటుంబాలు తమ చుట్టూ విధ్వంసం ఉన్నప్పటికీ, వీధులను, తాత్కాలిక ఆశ్రయాలను పండుగ ప్రదేశాలుగా మార్చుకున్నారు. సాంప్రదాయకంగా కుటుంబంతో కలిసి విహారయాత్రలకు, కొత్త బట్టలకు సమయమైన ఈద్ పండుగ పశ్చిమాసియా దేశాల్లో వీధులో, శిథిలాల్లో ప్రార్థనలకే పరిమితమైంది. పండుగ వాతావరణం కనబడకుండా అశాంతితో నిండిపోయింది. ఇజ్రాయిల్ ఆక్రమిత



తూర్పు జెరూసలేంలో అల్-అక్సా మసీదు మూసివేయడంతో పాలస్తీనియన్లు పాత నగరం గోడల వెలుపల ప్రార్థనలు చేశారు. బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడుల కారణంగా నిరాశ్రయులైన కుటుంబాలు వీధి గుడారాలలో ఈద్ పండుగను జరుపుకున్నారు. భారత్, శ్రీలంక వంటి దేశాల్లో రంజాన్ పండుగను శనివారం జరుపుకోనుండగా, ప్రపంచవ్యాప్తంగా అనేక వివరాలు 2లో..

# అందరికీ అన్నీ.. రాష్ట్ర బడ్జెట్ 2026-27



**-అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట-బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి భరోసా**

**-దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణ-గత ప్రభుత్వంలో ఆయా శాఖల నిధులు దారిమళ్లింపు**

**-ఖర్చుకాని సబ్ ప్లాన్ నిధులు రూ. 14 వేల కోట్లు-బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, : పేదవాడి కన్నీరు తుడిచిన నాడే నిజమైన అభివృద్ధి అన్న మహా త్మాగాంధీ మాటలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఈ రెండేళ్ల మా పాలన, పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దే పునాది ఈ బడ్జెట్ అని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆ పునాదిపై ఒక సుం దరమైన, సుసంపన్నమైన, ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించే బ్లూ ప్రింట్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టా రు. ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం వ్యయం రూ.3,24,234 కోట్లు, రెవె న్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా ప్రతిపాదిస్తున్నట్టు వెల్లడించా రు. బడ్జెట్ అంటే కేవలం సంఖ్యలు.. అక్షరాలు మాత్రమే కాదు. మన జీవి తం. మన భవిష్యత్తు అన్నారు. కలలు కనే యువతకు భవిష్యత్తుపై ఆశ కల్పించడం, ఆసరా కోసం చూసే బలహీను లను ఆదుకోవడం, నీడలేని వారికి నీడకల్పించడం, పంటపొలాలకు నీళ్లు పారించడం ఫలసాయం పెంచడం, కష్టపడే వారికి పని కల్పించడం, ఇష్టపడేలా పాలన అందించడం.. ఒక్క మాటలో వివరాలు 2లో..

## రూపాయికి 'డాలర్' షాక్

**ఒక్క రోజే 82 పైసలు క్షీణత**

**-- చరిత్రలోనే ఆల్‌టైం కనిష్టం**



2 లో

## రంజాన్ మాసం.. దాన ధర్మాలకు అంకితమైన కాలం

మొదటి పేజి తరువాయి

ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించడానికి ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందన్నారు.సర్వమానవ సమానత్వానికి ప్రతీక : మాజీ సిఎం జగన్త్యాగం, ధర్మం, సర్వమానవ సమానత్వానికి రంజాన్ ప్రతీక అని మాజీ సిఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిములకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, చెడును త్యజించడం సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాను స్మరించుకునేదే రంజాన్ పండగని తెలిపారు. ప్రపంచ మానవాళికి సుఖ సంతోషాలు ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## ఇంధన రిఫైనరీల రిపేర్‌కు ఐదేళ్లు

మొదటి పేజి తరువాయి

అవకాశం ఉంద న్నారు. అంతేకాకుండా దెబ్బతిన్న కేంద్రాల పునర్నిర్మా ణానికి 26 బిలియన్ డాలర్లు (రూ.2.43 లక్షల కోట్లపైనే) ఖర్చు అవుతుందన్నారుప్రపంచంలోనే అతి పెద్ద ఎల్ ఎన్‌జీ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటైన రాస్ లాఫా న్ ప్లాంట్ పై క్షిపణి దాడి జరగడంతో కతార్ ఎల్ఎన్జీ ఎగుమతి సామ ర్థ్యంలో సుమారు 17 శాతం దెబ్బతింది. దీనికి 11 ఏటా 1.83 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఈ దాడుల్లో 14 ఎల్ఎన్జీ ట్రైన్లలో కనీసం రెండు, అలాగే ఒక గ్యాస్టులిక్విడ్స్ యూనిట్ దెబ్బతిన్నాయి. ఫలితంగా సంవత్స రానికి 12.8 మిలియన్ టన్నుల గ్యాస్ ఉత్పత్తి 3 నుంచి 5 ఏళ్ల వరకు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది.ఈ దాడుల ప్రభావంతో కండెన్సేట్ ఎగుమతులు 24 శాతం, ఎల్పీజీ 13 శాతం, హీలియం 14 శాతం వరకు తగ్గనున్నట్లు అంచనా. ఇది భారత్‌లోని రెస్టారెంట్ల నుంచి దక్షిణ కొరియా చిప్‌పరిశ్రమల వరకు ప్రభావం చూపనుంది. దెబ్బతిన్న యూనిట్ల పునరుద్ధరణ కు భారీ సమయం పడుతుందని, మౌలిక సదుపాయాలు 10-20 సంవ త్సరాల వెనక్కి వెళ్లిపోయాయని అధికారులు చెబుతున్నారుహోర్ముజ్ జలసంధి లో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్ర భావం పడుతోంది. ఈ నేపథ్యంలో హోర్ము జ్ విషయంతోపాటు ఇంధన మార్కెట్లను స్థిరీకరించ డానికి అవసరమైన సాయం చే సేందుకు సిద్ధంగా ఉన్నామని యూకే, ఫ్రా న్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ దేశా లు పేర్కొన్నాయి. ఇరాన్‌దాడులను ఈ దేశాలు ఖండించాయి. దాడులను తక్షణమే ఆపాలని పిలుపునిస్తూ.. ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

## మొజ్తాబా బతికే ఉన్నారు!

మొదటి పేజి తరువాయి

అమెరికా- జరిపిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన తర్వాత మొజ్తాబా బాహ్య ప్రపంచానికి కన్పించడం ఇదే తొలిసారి. ఇక, మొజ్తాబా ఆరోగ్యంపై ఇటీవల పలురకాల వదంతులు వినిపించాయి. తొలిరోజు జరిగిన దాడిలో ఆయన తీవ్రంగా గాయపడినట్లు మీడియాలో కథనాలు వచ్చాయిసుప్రీం నేతగా ఎన్నికైనప్పటికీ ఆ యన బహిరంగంగా కన్పించకపోవడంతో.. ఆ ఊ హాగానాలు మరింత ఎక్కువయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ కూడా సుప్రీం నేత ప్రాణాలతో ఉండటంపై అనుమానాలు వ్యక్తంచేయడం తీవ్ర చర్చనీయాంశ మైంది. ఈ క్రమంలో తాజాగా ఇరాన్ మీడి యా ఆయన వీడియోను విడుదల చేసింది.

## నాటోపై ట్రంప్ కస్సుబుస్సు

మొదటి పేజి తరువాయి

కలిసి రావాలని డొనాల్డ్ ట్రంప్.. నాటో దేశాలకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఏ దేశమూ ముందుకు రాకపోవడం ట్రంప్‌నకు కోపం తెప్పించింది."అమెరికా లేకపోతే నాటో కేవలం ఒక పేపర్ టైగర్ మాత్రమే. అణ్వాయుధ శక్తిగా మారుతున్న ఇరాన్‌ను అడ్డుకునే పోరాటంలో పాల్గొనడానికి అప్పుడు సుముఖత చూపలేదు. కానీ, ఇప్పుడు అధిక ధర చెల్లించాల్సి వస్తుండడంతో చమురు ధరల గురించి ఫిర్యాదు చేస్తున్నారు. దీనికి కారణమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు అవసరమైన సైనిక చర్యకు మాత్రం ముందుకు రావడం లేదు. పిరికివాళ్లు. గుర్తు పెట్టుకుంటా!" అంటూ డొనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేశారు.

## సేలంలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజి తరువాయి

వచ్చే వాహనాల లేన్‌లోకి దూసుకెళ్లింది. ఆ ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాల ప్రకారం, ఎదురు దిశ నుండి వస్తున్న ఒక టెంపో తరహా గూడ్స్ ఆటోను, ఒక ద్విచక్ర వాహనాన్ని ఆ బస్సు నేరుగా ఢీకొన్నట్లు కనిపిస్తోంది. టెంపో ఆటోలో 10 మందికి పైగా ప్రయాణిస్తున్నారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని, ఒక కార్యక్రమం నుండి తిరిగి వస్తున్నారని అధికారులు తెలిపారు. మృతులను సెల్వరాజ్, మురుగన్, అముధ, మణికందన్, ఇరుసాయి, సత్య (మణికందన్ భార్య), ఐదేళ్ల నితీష, 11 నెలల జీవికగా గుర్తించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు. మరికొందరు గాయపడగా, చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారబస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అతివేగం వల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడా, యాంత్రిక లోపం వల్లనా అనే అంశాలపై ప్రాథమిక విచారణ జరుగుతోందని పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై స్పందిస్తూ, ఏఐఏడీఎంకేప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి ప్రాణనష్టం పట్ల విచారం వ్యక్తం చేశారు.

# అందరికీ అన్నీ.. రాష్ట్ర బడ్జెట్ 2026-27

మొదటి పేజి తరువాయి

చెప్పాలంటే నేను ప్రతిపాదిస్తున్న ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశా దీపమని చెప్పారు. అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్భాటాలకు పోకుండా ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారుఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ప్రతిరూపమని, పీడిత, తాడిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఇస్తున్న భరోసా అని స్పష్టం చేశారు. ఒకవైపు ఆర్థికపరమైన ఒడిదుడుకులు ఎన్ని ఎదురైనా, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఏమాత్రం నిధుల కొరత రాకుండా ఈ బడ్జెట్‌ను సమతుల్యంగా రూపొందించామని, పన్నుల భారంతో సామాన్యుడి పైన భారం మోపకుండా, ఉన్న వనరులను సద్వినియోగం చేస్తూ, కొత్త సంపదను సృష్టించి దానిని ప్రజలకు పంచడమే మా ప్రజా ప్రభుత్వ ఆర్థిక విధానమన్నారు. ప్రతిపక్షాలు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారుతెలంగాణ జిల్లా కవరేజప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వంలో... వరుసగా నాల్గవసారి 2026--27 ఆర్థిక సంవత్సరానికి బడ్జె ట్‌ను ప్రవేశపెట్టే అవకాశం కల్పించిన తెలంగాణ ప్రజానీకానికి, ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకత్వానికి కృత జ్ఞతలు తెలిపారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యమన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లోనే నడుస్తూ పాలన సాగిస్తున్నామని, మేము పాలకులం కాదు, ప్రజలకు సేవకుల మని తెలిపారు.గొప్పల కోసం అబద్ధాలు చెప్పంగొప్పల కోసం మేం అబద్ధాలు చెప్పబోమని, ఈ ప్రభుత్వం వాస్తవాల పునాదుల మీద పని చేస్తుందన్నారు. బాధ్యతతో ఎవరు ప్రశ్నించినా బాధ్యతతోనే వారికి సమాధానం చెబుతామని, అది ప్రజల పట్ల, ప్రజాస్వామ్యం పట్ల మాకున్న చిత్తశుద్ధి అన్నారు. ప్రజల సంకల్పం, ప్రభుత్వ దృఢ నిశ్చయంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పకడ్బందీగా పునాదులు వేస్తున్నామని, ఈ బడ్జెట్ లో రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య,ఆరోగ్యం, విద్యార్థులకు పౌష్టికాహారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, తెలంగాణను సుస్థిరమైన అభివృద్ధి వైపుకి నడిపించేదిగా రూపొందించామని తెలియజేశారఅందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని రైతు శ్రామిక మహిళ రూపురేఖలతో స్థానిక సంప్రదాయాలు ఉట్టిపడేలా రూపొందించామని, తెలంగాణలో అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క -సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించామని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగావకాశాలు మెరుగుపరచడం, పెట్టుబడులను ఆకర్షించడంపై మా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరిచిందన్నారుగ్లోబల్ సిటీల జాబితాలో హైదరాబాద్.గత ప్రభుత్వం అధిక వడ్డీకి తెచ్చిన రూ.25,612 కోట్ల రుణాలను తక్కువ వడ్డీకి పునర్వ్యవస్థీకరించామని, రుణ చెల్లింపుల వ్యవధిని పెంచి, అసలు చెల్లించాల్సిన కాలాన్ని 20 నుంచి -39 సంవత్సరాలకు పొడిగించినట్టు పేర్కొన్నారు. ఈ రుణ పునర్ వ్యవస్థీకరణ ద్వారా 2025--26 నుండి 2031--32 దాకా చెల్లించాల్సినది రూ. 34,058 కోట్ల నుంచి రూ. 11,915 కోట్లకు తగ్గిందన్నారు. దీనిద్వారా, రాష్ట్రానికి 22 వేల 142 కోట్ల రూపాయలు క్యాష్ అవుట్ ఫ్లో తగ్గి నగదు వెసులుబాటు కలిగిందని పేర్కొన్నారుకేంద్రానికి పన్నుల రూపంలో మనం ఏటా వేల కోట్ల రూపాయల ఆదా యం సమకూరుస్తుంటే... తిరిగి కేంద్రం పన్నుల పంపకాల ద్వారా మనకు ఇస్తున్నది మనం కట్టే ప్రతి రూపాయిలో సగటున 42పైసలేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చారిత్రక లోపాన్ని సరిదిద్దేందుకు మన ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం ముందు బలమైన వాదనను వినిపించింది. దీని ద్వారా, తెలంగాణ వాటాను 2.102 శాతం నుండి 2.174 శాతానికి పెంచామని చెప్పారప్రపంచవ్యాప్తంగా అతివేగంగా అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ సిటీల జాబితాలో ఇప్పటి దాకా మనదేశంలో ఢిల్లీ, ముంబై వంటి పట్టణాలు మాత్రమే టాప్ టెన్ లిస్టులో ఉన్నాయని, ఇప్పుడు హైదరాబాద్ కూడా ఆ జాబితాలో చేరబోతున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ మరో చారిత్రాత్మక అడుగు వేసి 30 వేల ఎకరాలలో భారత్ ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తుందన్నారురేడియల్ రోడ్ల నిర్మాణం, ఫ్యూచర్ సిటీని నేరుగా ఆంధ్రప్రదేశ్ లోని మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించే గ్రీన్‌ఫీల్ జాతీయ రహదారి, భూగర్భ విద్యుత్ వ్యవస్థ, పర్యావరణ అనుకూల స్మార్ట్ గ్రిడ్లతో ఈ నగరం సుస్థిర అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుంన్నారు.రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత..గత ప్రభుత్వం అట్టహాసంగా తెచ్చిన ధరణితో రైతులు అలవికాని కష్టాలను ఎదుర్కొన్నారని, ఈ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టం-2025ను అమలు చేసిందని చెప్పారు. గ్రామ స్థాయిలోభూ పరిపాలనను బలోపేతం చేయడానికి 5,010 గ్రామ పాలనాధికారులతో సహా 8వేల 900 మంది సిబ్బందిని నియమించామని, అదనంగా 5,520 లైసెన్సుడ్ సర్వేయర్లు తమ సేవలను అందిస్తున్నారని తెలిపారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా రిజిస్ట్రేషన్, రెవిన్యూ, సర్వే సేవలను ఒకే వేదిక పైకి తీసుకురావడంతో రైతుల సమస్యలకు త్వరిత పరిష్కారం అందించే అవకాశం కలిగిందన్నారు. రాష్ట్రంలోని ఐకేపీ సంఘాల్లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది మా ప్రభుత్వ సంకల్పమని, దీనిలో భాగంగా ఇప్పటికే 57 వేల 938 కోట్ల రూపాయల రుణం ఇప్పించామని వెల్లడించారురైతులకు పెట్టుబడి సహాయం కోసం రైతు భరోసా పథకం ద్వారా ప్రతీ సీజన్‌కు ఎకరాకు 6,000 ల చొప్పున రెండు పంటలకు కలిపి సంవత్సరానికి 12,000 రూపాయలు సహాయం అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన పేద కుటుంబాలకు 15.12 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీచేశామని, పాతకార్డుల్లో 19.44 లక్షల మంది కొత్త సభ్యులను చేర్చామన్నారు.దేశానికే ఆదర్శంగా తెలంగాణ.. నాణ్యమైన, నైపుణ్యం కలిగిన విద్యను అందించాలనే సంకల్పంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లను మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు ఒకేచోట చదువుకునేందుకు వీలుగా అధునాతన వసతులతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే 79 స్కూళ్ళు మంజూరు చేశామని, 44 చోట్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు.ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి 33 జిల్లాల్లో 1,362 ప్రీ-ప్రైమరీ విభాగాలను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించా మని, రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని 2,000 నుండి 2,500 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు వివరించారవిద్యార్థుల పోషణ, విద్యా ఫలితాలను మెరుగుపరచడానికి వీలుగా విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెయ్యి కోట్ల రూపాయలు, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి 400 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ లో ప్రతిపాదిస్తున్నామని, మిగిలిన విశ్వవిద్యాలయాలకు కూడా అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం.కొన్ని దశాబ్దాల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదురు చూస్తున్నటు వంటి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ పథకం ఉద్యోగస్తులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ వర్తిస్తుందన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు ఈ ప్రభుత్వం కల్పిస్తున్న భద్రత, భరోసా అని స్పష్టం చేశారు.ఈ నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తామని, ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 421 ఎంపానెల్ ప్రయివేట్ ఆసుపత్రులలో 1,998 వ్యాధులకు ఈ పథకం ద్వారా చికిత్సను పొందవచ్చు అని, ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందిస్తామని, ఈ పథకం ద్వారా దాదాపు 23 లక్షల 51 వేల మందిప్రభుత్వ ఉద్యోగస్తులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులులబ్ధి పొందుతారని తెలిపారుప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే 1 కోటి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుంది, 60 ఏండ్ల వరకు 10 లక్షల రూపాయాల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే 2 కోట్ల రూపాయలు అదనపు కవరేజి లభించే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశామన్నారు. 7.57 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వర్తిస్తుందని తెలిపారు.ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇళ్లు.రాష్ట్ర యువతకు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా యూఏఈ, జర్మనీ, జపాన్, యూకే, కెనడా వంటి 16 దేశాలలో సుమారు 13,930 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, వీలుగా నూతనంగా సి.ఎం.ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ వయస్సు గల చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35,781 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 'ఆధార్ శిల' పాఠ్యాంశాల ద్వారా సుమారు 4 లక్షల మంది చిన్నారులకు అత్యుత్తమ ప్రీ-ప్రైమరీ విద్యను ఉచితంగా అందించడంతో పాటు రెండు జతల యూనిఫాంలు అందిస్తున్నామన్నారు

## యుద్ధం నీడలో రంజాన్ వేడుకలు

మొదటి పేజి తరువాయి

దేశాలతోపాటు మధ్య ఆసియా, ఆగేయా సియా, ఆఫ్రికాల్లోని దేశాల్లో శుక్రవారమే ముస్లిములు రంజాన్ పండుగ నిర్వహించుకున్నారు. రంజాన్ నెలలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉపవాస దీక్షలను శుక్రవారం నాడు పవిత్ర ప్రార్థనలతో ముస్లిం సోదరులు విరమించారు. ఈ వేడుక రెండు రోజుల పాటు కొనసాగుతుంది. నెలవంక దర్శనంతో రంజాన్ ఉపవాస దీక్షలను ముగించి, పవిత్ర ప్రార్థనలు చేస్తారు. తరువాత రోజు ఈద్ పండుగను జరుపుకుంటారు. నెలవంకను ప్రత్యక్షంగా చూడటంపై ఈ పండుగ తేదీ ఆధారపడటం వలన ప్రాంతాన్ని బట్టీ సమయం మారుతుంది. ఫలితంగా మాలి, నైజర్, ఆఫ్ఘనిస్తాన్ వంటి పలుదేశాల్లో గురువారమే ఈద్ పండుగను జరుపుకున్నారు. సూడాన్‌లో గత మూడేళ్లగా అంతర్యుద్ధం కొనసాగుతోంది.రంజాన్ రోజూ దాడులుఅమెరికా, ఇజ్రాయిల్ దాడులు రంజాన్ రోజూ కొనసాగాయి. ఇరాన్ రాజధాని టెహరాన్‌పై నివాస స్థలాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేసింది.

నేలమట్టమైన ఊర్లు, శిథిల భవనాల్లో వీటిని శుక్రవారం నిర్వహించుకున్నారు. పశ్చిమాసియా మాత్రమే కాకుండా పాలస్తీనా, లెబనాన్లపై ఇజ్రాయిల్ దాడులతో ఈ ప్రాంతం కూడా మరుభూమిగా మారింది. దాడుల్లో నివాసాలు నేలమట్టం కావడంతో రహదారుల పక్కన, వీలున్న ఖాళీ ప్రాంతాల్లోనే ప్రార్థనలు జరిపారు.ఆసీస్ ప్రధానిని నిలదీసిన ప్రజలు ఈద్ అల్ ఫితర్ ప్రార్థన కోసం మసీదుకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంటోని అల్బనీస్‌ను స్థానిక ప్రజలు నిలదీశారు. గాజాలో మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయిల్‌కు మద్దతు పలకంపై ప్రధాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. మసీదు నుంచి 'బయటకు వెళ్లండి' అని పదేపదే నినాదాలు చేశారు. ఆస్ట్రేలియాలో అతిపెద్ద మసీదైన సిడ్నిలోని లకెంబా మసీదు వద్దకు ప్రార్థనల కోసం శుక్రవారం ప్రధాని అల్బనీస్, హోం మంత్రి టోరీ బర్క్ వచ్చినప్పుడు ఈ సంఘటన జరిగింది. సుమారు 30 నిమిషాల పాటు స్థానికులు ప్రధాని, హోం మంత్రిని అడ్డగించారు. వారికి అంతరాయం కలిగించారు.

## సర్‌ప్రైజ్ ఇస్తామని చెప్పిన గంటల్లోనే ఇరాన్ సైనికాధికారి మృతి

అమెరికా:ఇజ్రాయెల్‌తో జరుగుతోన్న యుద్ధంలో ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ దాడుల్లో కీలక సైనికాధికారి, ఐఆర్‌జీసీ ప్రతినిధి జనరల్ అలీ మహమ్మద్ నయినీ మృతి చెందారు. శత్రు దేశాన్ని హెచ్చరించిన కొన్ని గంటల్లోనే ఆయన చనిపోవడం గమనార్హం. ఈ మృతిని ఐఆర్‌జీసీ ధ్రువీకరించిందినయినీ మరణించడానికి కొన్ని గంటల ముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. యురేనియం శుద్ధి చేయడం, బాలిస్టిక్ క్షిపణులు తయారుచేసే సామర్థ్యం ఇక ఇరాన్ కు లేదని నెతన్యాహు అనగా.. "ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం జరుగుతున్నప్పటికీ.. మా క్షిపణి పరిశ్రమ ఇప్పుడు అత్యున్నత స్థాయికి చేరుకుంది. ఈ ఘర్షణల్లో కూడా మేం ఉత్పత్తిని కొనసాగిస్తున్నాం. మావద్ద చాలినన్ని నిల్వలు ఉన్నాయి. ఈ విషయంలో మాకు ఎలాంటి ఆందోళనా లేదు. మా శత్రువుకు సర్‌ప్రైజ్‌లు ఎదురుకానున్నాయి. యుద్ధం కొనసాగేకొద్దీ అవి మరింత తీవ్రంకానున్నాయి" అంటూ నయినీ కౌంటర్ ఇచ్చారు. అలాగే ఇరాన్ నౌకాదళం ధ్వంసం అయిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను తోసిపుచ్చారు. పర్షియన్ గల్ఫ్‌లోకి అమెరికా తన నౌకలను పంపాలంటూ సవాలు విసిరారు. ఇలా ఆయన హెచ్చరించిన కొద్ది గంటల్లోనే ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు.ఈ వారంలో ఇప్పటికే ఇరాన్ అత్యున్నత సైనికాధికారి అలీ లారిజానీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ అనుబంధ బసీజ్ మిలీషియా అధిపతి జనరల్ గులాం రెజా సొల్మనీ మరణించిన సంగతి తెలిసిందే.

## రూపాయికి 'డాలర్' షాక్



ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అధోపాతాళానికి పడిపోయింది. శుక్రవారం అమెరికన్ డాలర్‌తో పోల్చితే 82 పైసలు లేదా 1 శాతం క్షీణించి 93.71కి పడిపోయింది. ఇది భారత చరిత్రలోనే అత్యంత పేలవ, కనిష్ట స్థాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ముడి చమురు బ్యారెల్ 110 డాలర్లు దాటడం, ద్రవ్యోల్బణ భయాలతో ఇన్వెస్టర్లు డాలర్ వైపు మొగ్గు చూపడం రూపీని బలహీనపర్చింది. రూపాయి విలువ 93 మార్కును దాటడం కేవలం ఒక సంఖ్య కాదని.. ఇది ప్రజల కొనుగోలు శక్తిని హరించనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ తన చమురు అవసరాల్లో 80 శాతం పైగా దిగుమతులపైనే ఆధారపడుతుండటంతో రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి బిల్లు భారీగా పెరుగుతుంది. రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారతాయి. ఎగుమతుల కంటే దిగుమతుల విలువ పెరగడం వల్ల కరెంట్ అకౌంట్ (సిఎడి) అమాంతం పెరగడంతో దేశ విదేశీ మారక నిల్వలు కరిగిపోయి భారత ఆర్థిక స్థిరత్వానికి, అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకిగా

## పెరిగిన 'పవర్' పెట్రోల్ ధర

మొదటి పేజి తరువాయి

హెచ్చుతగ్గులు దేశీయ ఇంధన ధరలపై ప్రభావం చూపుతాయి. విస్తృతంగా వినియోగించే ఇంధన ధరలను సవరించకుండానే, వ్యయ ఒత్తిళ్లలో కొంత భాగాన్ని వినియోగదారులపై మోపేందుకు వీలుగా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చేస్తున్న ఎంపిక చేసిన ధరల సర్దుబాటుగా ఈ చర్య కనిపిస్తోందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఈ ధరల పెంపు ప్రీమియం పెట్రోల్ వేరియంట్లకు మాత్రమే పరిమితం కాబట్టి, సామాన్య ప్రజలపై దీని ప్రభావం పరిమితంగానే ఉంటుందని భావిస్తున్నారు.

## షర్మిల పిల్లలకు జగన్ అన్యాయం

- హైదరాబాద్ వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించే నాటికి ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని.. ఇవన్నీ మనవలు, మనవరాళ్లు (కుమారుడు జగన్, కుమార్తె షర్మిల సంతానం) నలుగురికీ సమానంగా పంచాలన్నది ఆయన ఆశయం, ఆదేశం కూడా అని వైఎస్ సతీమణి విజయమ్మ ప్రకటించారు. షర్మిల పిల్లలకు జగన్ అన్యాయం చేశారని అన్నారు. మేనల్లుడు, మేనకోడలికి జగన్ ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నానని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇళ్లు, రూ.230 కోట్ల నగదు, ఇతర ఆస్తులు ఇచ్చినా జగన్ కష్టార్జితంలో షర్మిల వాటా అడుగుతున్నారంటూ వైకాపా నేతలు పత్రికల్లో అసత్య ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో ఆస్తుల వ్యవహారంపై ప్రజలకు వాస్తవాలు తెలియజెప్పడానికి విజయమ్మ శుక్రవారం నోటరీ ద్వారా బహిరంగ ప్రకటన విడుదల చేశారు. 2009లో రాజశేఖరరెడ్డి మరణించేనాటికి ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని విజయమ్మ స్పష్టం చేశారు.ఈ ఆస్తుల పంపకం ఎప్పుడూ నలుగురికీ సమానంగా ఇవ్వాలన్నది వైఎస్సార్ ఉద్దేశం, ఆదేశం అన్నది సన్నిహితులందరికీ తెలిసిన వాస్తవమేనని పేర్కొన్నారు. సరస్వతి, యలహంక భూమి కూడా షర్మిలదే: అవగాహన ఒప్పందం (ఎంఓయూ)లో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తీ న్యాయంగా ఆమెకు చెందాల్సినదేనని విజయమ్మ లేఖలో పేర్కొన్నారు. అందువల్లనే జగన్ ఎంఓయూ సిద్ధం చేశారని, వాస్తవానికి షర్మిలకు దక్కాల్సిన దానికంటే జగన్ తక్కువగానే ఇచ్చాడన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**----మన భాష, సంస్కృతులను భావితరాలకు అందించాలి**

**రాష్ట్ర ఎం ఎస్ ఎం ఇ, సెర్ప్, ఎన్ ఆర్ ఐ సాధికారత శాఖ మంత్రి - కొండపల్లి శ్రీనివాస్**

ప్రజాస్వామ్యం/ విజయనగరం:

శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ రాజమన్నార్ వేణుగోపాల స్వామి ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ప్, ఎన్ ఆర్ ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి మరియు



పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్ పి ఏ. ఆర్. దామోదర్, ఇతర అతిధులకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పంచాంగకర్త శ్రీ వారణాసి వెంకట నారాయణ ధర్మారావు శర్మ పంచాంగశ్రవణం గావించి శ్రీ పరాభవ నామ సంవత్సరంలప్రపంచ, దేశ,రాష్ట్ర పరిస్థితులు మరియు రాశి ఫలాలు, వర్షాలు, వ్యవసాయం,వివిధ రంగాలలో రానున్న పరిస్థితులను వివరించారు. కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ఫ్, ఎన్.ఆర్.ఐ. సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు నామ ఉగాది పండుగ ప్రజలకు వెలుగులు పండుగ అని తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి లను భావితరాలకు అందించాలని, మన సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్టం ప్రతి రంగంలో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ వారి కుటుంబాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో వృద్ధి సాధించాలని , మంచి వర్షాలు సకాలంలో కురవాలని, కర్షకులు, కార్మికులు, వ్యాపారులు, వివిధ రంగాల చెందిన వ్యక్తులు ఆర్థికంగా, కుటుంబాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఉగాది ని పురస్కరించుకొని వేదపండితులు శ్రీ యర్రమిల్లి ప్రసాద్ శర్మ మరియు అర్చకులు శ్రీ ఆరవిల్లి




నరసింహామూర్తి, శ్రీ జయంతి వెంకట దుర్గా కామేశ్వర విశ్వనాధ్, శ్రీ వెలువలి నరసింగరావు లకు అతిధులు పండిత సత్కారం చేశారు. మహారాజ సంగీత కళాశాల విద్యార్థినులు ఆలాపన చేసిన సంగీత కృతులు, ప్రార్ధన గీతాలు ఆకట్టుకున్నాయి. ఆహుతులందరికి ఉగాది పచ్చడి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్. చైర్మన్ గొంప కృష్ణ, డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబు, ఆర్ డి ఒ వెంకటేశ్వరరావు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శిరీష, సి.పై.ఓ బాలాజీ, జిల్లా పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి తారకరామా రావు , కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.



**అక్కరమాని వారి**

## నిశ్చితార్థ వేడుకల్లో సిరమ్మ



ప్రజాస్వామ్యం భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 2వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు అక్రమాని మంగరాజు మూడవ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ పద్మావతి రామునాయుడు, 2వ వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జీరు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, 2వ వార్డ్ ప్రధాన కార్యదర్శి చిప్పా డ వెంకటేష్, పందిరి విజయకుమార్, వెంపాడ వెంకటరమణ ,తెడ్లాపు అప్పలరాజు, సరగడ శివాజ్జేనేయ రెడ్డి,బుజ్జి, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

**జిల్లాలో డిమాండ్‌కు**

## సరిపడా గ్యాస్ సరఫరా

**---- అవసరం మేరకు మాత్రమే బుకింగ్ చేసుకోవాలి**

**గ్యాస్ పొదుపుగా వాడుకోవాలి**

**జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం / విజయనగరం: జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ కు కొరత లేదని, డిమాండ్ కు సరిపడా సరఫరా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుం దర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని డిమాండ్ సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్యాస్ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రజలు అవసరం మేరకు మాత్రమే గ్యాస్ కొనుగో లు చేయాలని, ఆందోళన చెంది అనవసరంగా బుకింగ్ చేయ వద్దని విజ్ఞప్తి చేశారు ముఖ్యమంత్రి వారి అదేశాడిమాండ్, సప్ల యి లో అంత రాన్ని తగ్గించుటకు తగు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించారు. గ్యాస్ డిమాండ్ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్ ల సంఖ్య, బుకింగ్, ప్రస్తుతం స్టాక్, డిమాండ్ సప్లై అంతరశీ, సాధారణ డిమాండ్ వంటి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో సీ పి ఒ, డి ఎస్ ఒ పాల్గొన్నారు.

**సాలూరు మున్సిపాలిటీ**

## ప్రత్యేక అధికారిగా జె.సీ

**ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది**



ప్రజాస్వామ్యం/సాలూరు, మార్చి 20 : సాలూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పాలకవర్గ గడువు ముగియడంతో, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం మరియు చెత్త సేకరణను క్రమబద్ధీకరించడం జరుగుతుందని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ మరియు రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేం దుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, పారదర్శకమైన పాలన అందించడం .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సాలూరు ప్రజల**

# దశాబ్దాల కల సాకారం

**100 పడకల ఆధునిక ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి**

ప్రజాస్వామ్యం/సాలూరు, మార్చి 20 : సాలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ, దశాబ్దాల కల నెరవేరింది. అత్యుత్తమ వైద్య సేవలను స్థానికులకు అందుబాటులోకి తీసుకువస్తూ, సుమారు రూ. 17 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం అత్యంత ఘనంగా ప్రారంభించి, ప్రజలకు అంకితం చేశారు. 2019లో ఎమ్మెల్సీగా ఈ ఆసుపత్రి భవనానికి భూమిపూజ చేసి, నేడు కూటమి ప్రభుత్వంలో మంత్రిగా అదే ఆసుపత్రిని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆసుపత్రి పనుల పూర్తికి అదనంగా మరో కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ?గిరిజన ప్రాంతాలకు సంజీవని లాంటిదని అన్నారు. ?గతంలో కేవలం 30 పడకలకే పరిమితమైన పాత ఆసుపత్రి వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, అత్యవసర పరిస్థితుల్లో 60 కిలోమీటర్ల దూరంలోని విజయనగరం లేదా 120 కిలోమీటర్ల దూరంలోని విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు. సకాలంలో వైద్యం అందక ఒక్కోసారి ప్రాణాపాయ స్థితి వచ్చేదని అన్నారు. ?ఈ ఆసుపత్రి ద్వారా సాలూరుతో పాటు పాచిపెంట, మక్కువ, రామభద్రపురం మండలాల్లోని సుమారు లక్ష మంది గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఒడిశా సరిహద్దు ప్రాంత వాసులకు కూడా ఇది అత్యవసర సేవల కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలుస్తూ సుమారు రూ. 2 కోట్ల విలువైన జవీ=ఖీ చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పరుగులు పెట్టించి, యుద్ధ ప్రాతిపదికన ఈ ఆసుపత్రిని సిద్ధం చేశామని ఆమె పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటికీ అనారోగ్యం వస్తే నాటు వైద్యం లేదా సంప్రదాయ చికిత్సల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. అటువంటివి మాని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను



వినియోగించుకోవాలన్నారు. మన ప్రాంతంలో ఏరియా ఆసుపత్రితో పాటు సుమారు 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రతి సచివాలయ పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని గుర్తుచేశారు. వైద్యులు ప్రతి నెలా గ్రామాలకు వచ్చి తనిఖీలు చేస్తున్నారని, కాబట్టి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వైద్యం పొందవచ్చన్నారు. గిరిజన ప్రాంతాల నుండి వచ్చే రోగులకు కేవలం మందులు ఇచ్చి పంపడం కాకుండా, వ్యాధి రావడానికి గల మూల కారణాన్ని గుర్తించి చికిత్స అందించాలన్నారు. రోగులతో కనీసం రెండు మూడు నిమిషాలు మాట్లాడి, వారి ఆహారపు అలవాట్లు, జీవనశైలిని తెలుసుకోవడం ద్వారా వారికి మరింత మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ మౌలిక సదుపాయాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు.

?హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

?ఆధునిక సౌకర్యాలు,నిపుణులైన వైద్యులతో అందుబాటులోకి వచ్చిన ఈ ఆసుపత్రి సాలూరు నియోజకవర్గ ఆరోగ్య రంగంలో ఒక మైలురాయిగా నిలవనుంది. “మా ప్రాంతానికి ఇది ఎంతో అవసరమైన సదుపాయం” అంటూ స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రి కృషిని కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణ రావు, ఇతర వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనందపురం ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

**రెండేళ్లలో పూర్తయ్యేలా ఫ్లయ్ ఓవర్**

**ఈలోపు తాత్కాలిక చర్యలు**

**భీమిలి ఎమ్మెల్యే గంటా**



ఆనందపురం, ప్రజాస్వామ్యం మార్చి 20:బి ఆనందపురం జంక్షన్ లో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ తో కలిసి శుక్రవారం ఆనందపురం జంక్షన్.. పూల మార్కెట్ లను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 3 నెలల్లో అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఆనందపురం జంక్షన్ కీలకం కానుందని, అక్కడ ట్రాఫిక్ సమస్యలు ఎదురు కాకుండా ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. సిటీ నుంచి, అనకాపల్లి నుంచి వచ్చే వాహన ట్రాఫిక్ సాఫీగా ఎయిర్ పోర్టు వెళ్లడానికి సంబంధించిన పనులు వారం - పది రోజుల్లో ప్రారంభించి, 2 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. శాశ్వత పరిష్కారంగా ఆనందపురం జంక్షన్ లో రోడ్డును వెడల్పు చేస్తామని.. ఏడాదిన్నర - రెండేళ్లలో సిద్ధమయ్యేలా ప్రతిపాదించిన ఫ్లయ్ ఓవర్ కు పరిపాలనా ఆమోదం కూడా లభించిందని చెప్పారు. పరిసరాల్లో స్థలాలను కలిపి పూల మార్కెట్, కూరగాయల మార్కెట్, విశాలమైన పార్కింగ్ సహా కోల్డ్ స్టోరేజీ నిర్మిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, వి.ఎం.ఆర్.డి.ఎ. చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ రాజు, మార్కెటింగ్ డీడీ శ్రీనివాస్, ఏసీపీ అప్పలరాజు, ఇంజనీర్లు జగదీష్, గంగరాజు, ఎమ్మార్వో శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామస్వామి నాయుడు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శాఖారి శ్రీనివాస్, కె.రామానాయుడు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు

**భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ**

## హుండీ ఆదాయం రూ. 12.70.682



భీమునిపట్నం ప్రజాస్వామ్యం భీమిలి శ్రీ నూకాలమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభోగంగా ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 10:30 కు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సంవత్సరం 2 రోజులకు రూ.12,70,682/- లు ఆదాయం వచ్చినది ఆలయ ఈ ఓ తమ్మినేని పద్మ. సిఎఫ్ఓ కీర్తి శ్రీనివాసరావు తెలిపారు ఇందులో టికెట్ల ద్వారా రూ.7,19,895/- హుండీలు ద్వారా రూ 5,50,787/- లు ఆదాయం వచ్చిందని చెప్పారు గత సంవత్సరం 3రోజులకు టికెట్ల ద్వారా రూ.6,91,730/- లు, హుండీలు ద్వారా రూ 5,99,012/- లు వెరసి రూ 12,90,742/- లు వచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల రోజులు గా అహర్నిశలు కష్టపడి శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి సేవలో తరిస్తూఉత్సవాన్ని విజయవంతంగా జరిపించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు చెప్పారు

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను**

## అందజేసిన భీమిలి ఎమ్మెల్యే గంటా



భీమునిపట్నం ప్రజాస్వామ్యం మార్చి 20:బి సీఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ. 7.43 లక్షల విలువైన చెక్కులను ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న ఆనందపురం, పద్మనాభం, జీవీఎంసీ 1, 5 వార్డులకు చెందిన 9 మందికి ఆర్థిక సాయం చెక్కులు అందించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ చెప్పారు. గతం కంటే ఎంతో వేగంగా సీఎం సహాయ నిధి అందుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామస్వామి నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, తమ్మిన సూరిబాబు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, దండి వెంకటేష్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, కాకర రమణ, కురుమిన లీలావతి, సూరాల సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఎంత పనిచేశావమ్మా లక్ష్మి

మెంటాడే: పొదుపు సంఘాల సభ్యులకు అండగా నిలవాల్సిన ఓ వీవోఏ రుణాల సొమ్మును పక్కదారి పట్టించారు. దీంతో బాధిత మహిళలు లబోదిబోమంటున్నారు. వారి వివరాల ప్రకారం.. మెంటాడలోని ఎస్సీ కాలనీకి చెందిన సరస్వతి స్వయం సహాయక సంఘానికి 2023లో రూ.10 లక్షలు మంజూరయ్యాయి. అదే సమయంలో ఆరుగురు సభ్యుల పేరిట వీవోఏ సీహెచ్.లక్ష్మి.. వనితా వ్యాపారాభివృద్ధి పథకం కింద రూ.20 వేల చొప్పున కాజేశారు. సంతకాలను ఫోర్జరీ చేసి, రుణాలు పొందారు. ఆ సొమ్మును ఇప్పటికే బ్యాంకు అధికారులు పొదుపు ఖాతాల నుంచి లాగేశారు. ఇటీవల విషయం తెలిసిందని, ఆ సొమ్ము తాము తీసుకోలేదని గంట లక్ష్మి, రేగిడి సన్యాసమ్మ, యాల పైడమ్మ, రాగోలు పైడితల్లి, రాగోలు రమణమ్మ, రేగిడి విమల వాపోయారు. దీనిపై ఏపీఎం అన్నపూర్ణను ‘న్యూస్‌టుడే’ వివరణ కోరగా.. సభ్యుల నుంచి సమాచారం అందిందని, విచారణ పూర్తయ్యాక చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## ఉస్తాద్ భగత్ సింగ్.. రాశి ఏజ్ ఎక్కువలా అనిపిస్తోందా?

సినిమాలో ఆమె ఉన్న కొన్ని షాట్లలో కాస్త వయసు ఎక్కువగా అనిపిస్తుందని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.హీరోయిన్ రాశీ ఖన్నా ఏజ్ కోసం ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. ఆమె నటించిన లేటెస్ట్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు బయటకు రావడంతో అభిమానుల్లో మిక్స్ రెస్పాన్సులు వస్తున్నాయి. ముఖ్యంగా క్లోజప్ షాట్లలో రాశీ లుక్ పై కొంతమంది ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సినిమాలో ఆమె ఉన్న కొన్ని షాట్లలో కాస్త వయసు ఎక్కువగా అనిపిస్తుందని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. నిజానికి రాశీ ఖన్నా వయసు ఇప్పటికీ 35 సంవత్సరాలే అయినప్పటికీ, కెమెరా యాంగిల్స్, లైటింగ్ లేదా మేకప్ కారణంగా ఆమె లుక్ అంతగా ఆకట్టుకోలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో సోషల్ మీడియాలో ఆ అంశంపై చర్చ నడుస్తోంఅదే సమయంలో రాశీ ఖన్నా నటిస్తున్న మరో ప్రాజెక్ట్ మాత్రం పూర్తి భిన్నమైన స్పందనను తెచ్చుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ద్వారా విడుదల కానున్న లుక్కే వెబ్ సిరీస్ లో ఆమె స్టైలిష్, మోడ్రన్ లుక్ లో కనిపిస్తోంది. ఆ సిరీస్ కు సంబంధించిన పోస్టర్లు, టీజర్లు చూస్తే రాశీ ఖన్నా చాలా యంగ్, గ్లామరస్ గా కనిపించిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారుఇదే విషయాన్ని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోల్చుతూ మాట్లాడుతున్నారు. ఒకే సమయంలో రెండు ప్రాజెక్టుల్లో ఇంత భిన్నమైన లుక్స్ ఎలా సాధ్యమయ్యాయో అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. లుక్కేలో ఆమె స్టైలింగ్, కాస్ట్యూమ్స్, మేకప్ అన్నీ కలిపి ఎంతో ఫ్రెష్ గా కనిపించగా, ఉస్తాద్ భగత్ సింగ్ లో మాత్రం ఆ మ్యాజిక్ మిస్సయ్యిందని కొందరు అంటున్నారుఅందుకు గల కారణాలపై నెటిజన్లు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. సినిమా షూటింగ్ సమయంలో ఉపయోగించే లైటింగ్, కెమెరా లెన్స్, కలర్ గ్రేడింగ్ వంటి టెక్నికల్ ఎలిమెంట్స్ లుక్స్ ను ప్రభావితం చేస్తాయని వారు చెబుతున్నారు. అలాగే, పాత్రకు అనుగుణంగా మేకప్, హెయిర్ స్టైల్ కూడా మారుతుంటాయని, అందువల్లే ఈ తేడా వచ్చి ఉండొచ్చని అంటున్నారు.అయితే రాశీ ఖన్నా అభిమానులు మాత్రం ఆమెపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. సినిమాను థియేటర్స్ లో చూసిన తర్వాత కథ, పాత్ర చూస్తే ఆమె నటన, ప్రెజెన్స్ ఆకట్టుకుంటుందని వారు భావిస్తున్నారు. కేవలం కొన్ని క్లోజప్ షాట్ల ఆధారంగా నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని సోషల్ మీడియాలో ఆమెకు మద్దతుగా పోస్టులు పెడుతున్నారు. మొత్తానికి, ఒకే సమయంలో రెండు భిన్నమైన లుక్స్ తో రాశీ ఖన్నా మరోసారి చర్చకు దారి తీసింది. ఉస్తాద్ భగత్ సింగ్ లో ఆమె పాత్ర ఎలా ఉందో సినిమా చూసిన వారికే తెలుస్తోంది. అదే సమయంలో లుక్కే వెబ్ సిరీస్ తో ఆమె ఎంతవరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.



### శ్రద్ధాకపూర్ జీవితంలో

## అత్యంత సాహసోపేతమైన పాత్ర!

కళ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహోన్నత జానపద కళాకారిణి విఠాబాయి భౌ మాంగ్ నారాయణగాంకర్ జీవిత కథ ఇప్పుడు -విఠా- పేరుతో వెండితెరపై ఆవిష్కృతం కాబోతోంది. మహారాష్ట్రకు చెందిన ఈ లెజెండరీ తమాషా (జానపద నృత్యం) కళాకారిణి జీవితం సామాన్యులకు సైతం స్ఫూర్తినిస్తుంది. సురభి నాటక కళాకారుల అంకితభావానికి ఏమాత్రం తీసిపోని విధంగా.. ఈ కళాకారిణి తన జీవితాంతం కళకే అంకితమయ్యారు. ఇప్పుడు ఆమె బయోపిక్ లో బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్ర పోషిస్తుండటం విశేషం.విఠాబాయి జీవితంలో జరిగిన ఒక సంఘటన వింటే ఎవరికైనా ఒళ్లు గగుర్పొడుస్తుంది. ఒకసారి ఆమె స్టేజీపై ప్రదర్శన ఇస్తుండగా ప్రసవ వేదన మొదలైంది. ఏమాత్రం వెనకడుగు వేయకుండా.. వేదిక వెనుకకు వెళ్లి బిడ్డకు జన్మనిచ్చారు. అక్కడ సర్జికల్ పరికరాలు లేకపోవడంతో అందుబాటులో ఉన్న ఒక రాతితో బొడ్డు పేగును కోసి, బిడ్డను పక్కన పడుకోబెట్టారు. ఆ వెంటనే ఏమీ జరగనట్లుగా తిరిగి వేదికపైకి వచ్చి తన పెండింగ్ ప్రదర్శనను పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశారు.విఠాభాయి జీవితంలో ఇంకా ఎన్నో సాహసఘట్టాలు ఉన్నాయి. భారత్- చైనా యుద్ధం జరుగుతున్న క్లిష్ట సమయంలో విఠాబాయి ప్రదర్శనలు దేశభక్తిని చాటాయి. యుద్ధ భూమిలో అలసిపోయిన భారత సైనికులకు తన జానపద ప్రదర్శనల ద్వారా వినోదాన్ని, మానసిక ఉల్లాసాన్ని పంచిన గొప్ప దేశభక్తురాలు ఆమె. సరిహద్దుల్లో సైనికుల నడుమ ఆమె చేసిన నృత్యాలు ఆనాటి కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. కేవలం వినోదం కోసమే కాకుండా..సామాజిక చైతన్యం కోసం విఠాభాయి తన కళను ఆయుధంగా మలుచుకున్నారుమహారాష్ట్రలో తమాషా కళకు విఠాబాయి ఒక బ్రాండ్ అంబాసిడర్గా నిలిచారు. తన విలక్షణమైన శైలితో.. అద్భుతమైన అభినయంతో దశాబ్దాల పాటు ప్రజలను అలరించారు. విఠా భాయి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం అనేక పురస్కారాలతో గౌరవించింది. జానపద కళను బతికించడం కోసం ఆమె పడ్డ తపన, ఎదుర్కొన్న పేదరికం, సామాజిక వివక్షను నేటి బయోపిక్‌లో కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారుఈ సినిమాలో శ్రద్ధా కపూర్ తన కెరీర్‌లోనే అత్యంత సవాలుతో కూడుకున్న పాత్రను పోషిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మరాఠీ యాసతో పాటు సంప్రదాయ -లావణి- నృత్య రీతుల్లో శిక్షణ పొందుతోంది. ఇంతటి సాహసోపేతమైన మహిళా కళాకారిణి కథను నేటి తరానికి పరిచయం చేయడం ఎంతో అవసరమని చిత్ర బృందం భావిస్తోంది. విఠాబాయి జీవితం కళాకారుల పై సమాజానికి ఉన్న దృక్పథాన్ని మారుస్తుందని.. ముఖ్యంగా ప్రసవ సమయంలో ఆమె చూపిన ధైర్యం మాతృత్వానికి, వృత్తిలో అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందివిఠా- చిత్రానికి ప్రముఖ మరాఠీ దర్శకుడు సంజయ్ జాదవ్ దర్శకత్వం వహిస్తున్నారు.

## దురంధర్ 2: పాకిస్తాన్‌లో పైరసీ డౌన్‌లోడ్‌లలో రికార్డ్!



భారతీయ చలనచిత్ర పరిశ్రమను పట్టిపీడిస్తున్న పైరసీ భూతం ఇప్పుడు ప్రతిష్టాత్మక చిత్రం -దురంధర్ 2-ను కూడా వదలడం లేదు. మార్చి 19న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సినిమా పైరేటెడ్ వెర్షన్ పాకిస్తాన్‌లో ప్రత్యక్షం కావడం సంచలనం సృష్టిస్తోంది. గతంలో -దురంధర్- మొదటి భాగం పాకిస్తాన్‌లో అత్యధికంగా పైరసీలో డౌన్ లోడ్ చేయబడిన చిత్రంగా రికార్డు సృష్టించగా, ఇప్పుడు దాని సీక్వెల్ కూడా అదే బాటలో పయనిస్తోంది. పాక్ యువత థియేటర్లకు వెళ్లే అవకాశం లేకపోయినా.. ఇంటర్నెట్ వేదికగా ఈ సినిమాను చూసేందుకు ఎగబడుతున్నారులాహోర్‌కు చెందిన ఖలీద్ మహమ్మద్ అనే జర్నలిస్ట్ తన ఇంట్లోనే -దురంధర్ 2- పైరేటెడ్ వెర్షన్ చూస్తున్న ఫోటోలను ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై చిత్ర యూనిట్ రీసెర్చ్ కన్సల్టెంట్ ఆదిత్య రాజ్ కౌల్ స్పందిస్తూ.. --పాకిస్తానీ టెర్రరిస్టులను నలిపేస్తున్న ఇండియన్ సినిమాను చూడకుండా పాకిస్తానీయులు ఉండలేకపోతున్నారు-- అంటూ వ్యాఖ్యానించారు. సినిమాలోని ట్విస్టులు, ఉత్కంఠను థియేటర్లలోనే అనుభవించాలని దర్శకుడు ఆదిత్య ధర్ ఎంత వేడుకున్నా.. సరిహద్దుల అవతల పైరసీ ఆగడం లేదుప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం కారణంగా అక్కడ వినోద రంగం కుదేలైంది. అయినా కానీ అక్కడి భారతీయులు, స్థానికులు పైరసీ లింకుల ద్వారా -దురంధర్ 2-ను వీక్షిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 3.5/5 రేటింగ్‌తో అద్భుతమైన పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమాను పైరసీ కిల్ చేయడం పట్ల చిత్ర బృందం ఆందోళన వ్యక్తం చేస్తోంది. రణవీర్ సింగ్ తన నటనతో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసలు వస్తున్న తరుణంలో ఈ లీకులు కలవరపెడుతున్నాయిగతంలో విడుదలైన -దురంధర్- మొదటి భాగాన్ని పాకిస్తాన్ - గల్ఫ్ దేశాల్లో సుమారు 1.5 కోట్లకు పైగా నెటిజన్లు పైరసీలో వీక్షించినట్లు అంచనా. ముఖ్యంగా పాకిస్తాన్‌లో భారతీయ సినిమాలపై నిషేధం ఉన్నా అక్కడి ప్రజలు గూగుల్ , టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సినిమాలను డౌన్ లోడ్ చేసుకుంటున్నారు. గల్ఫ్ వాసులు కూడా థియేటర్ల కొరత లేదా ఇతర కారణాల వల్ల పైరసీ వెబ్‌సైట్‌లపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు.పాకిస్తాన్ , గల్ఫ్ దేశాల్లో అత్యధికంగా పైరసీకి గురైన భారతీయ సినిమాల జాబితాలో బాహుబలి 2, దంగల్, పఠాన్ యానిమల్ వంటి చిత్రాలు మొదటి వరుసలో ఉన్నాయి. ఇప్పుడు -దురంధర్ 2- కూడా ఆ జాబితాలోకి చేరిపోవడం విశేషం. ఎంత టెక్నాలజీ వాడి పైరసీని అడ్డుకోవాలని ఆదిత్య ధర్ బృందం ప్రయత్నిస్తున్నా గ్లోబల్ నెట్‌వర్క్ ద్వారా ఈ లీకులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది సినిమా వసూళ్లపై కొంత ప్రభావం చూపే అవకాశం ఉన్నా బాక్సాఫీస్ వద్ద రణవీర్ సింగ్ మేనియా మాత్రం తగ్గడం లేదు.




## ఈ ముద్దుగుమ్మను గుర్తు పట్టారా?

తెలుగు ప్రేక్షకులకు నైరా ఎం బెనర్జీ అంటే వెంటనే గుర్తుకు రాకపోవచ్చు. కానీ హీరోయిన్ మధురిమ అంటే మాత్రం వెంటనే గుర్తుకు వస్తుంది. తెలుగులో పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు హీరోయిన్‌గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా పలు సినిమాల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. హీరోయిన్‌గా ఈమెకు సాలిడ్ హిట్ పడక పోవడంతో అదృష్టం కలిసి రాలేదు. ఇండస్ట్రీలో లాంగ్ టైమ్ స్టార్‌డం కలిగి ఉండే అవకాశం కేవలం సక్సెస్‌తోనే దక్కుతుంది అనే విషయం మధురిమ విషయంలో మరోసారి నిరూపితం అయ్యింది. ఆకట్టుకునే అందంతో పాటు, నటన ప్రతిభ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాకపోవడంతో ఇండస్ట్రీలో పెద్ద పెద్ద విజయాలను సొంతం చేసుకోలేక పోయింది. దాంతో పెద్ద సినిమాల్లో, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయింది. అయితే ఇప్పటికీ ఈమె ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉందిబాలీవుడ్‌లో సినిమాతో..దాదాపు రెండు దశాబ్దాల క్రితం తెలుగు ప్రేక్షకులకు ఆ ఒక్కడు సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా కూడా మధురిమ కి తెలుగు ప్రేక్షకుల ఆదరణ లభించింది. దాంతో ఈమెకు ఇండస్ట్రీలో పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. హీరోయిన్‌గా ఈ అమ్మడు మళ్లీ బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దాదాపు అయిదు ఏళ్ల గ్యాప్ తర్వాత ఈ ఏడాది ఆరంభంలో ఒక హిందీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన కొత్త సినిమా ఆఫర్ల కోసం ఎదురు చూస్తూనే ఉంది. ఇప్పటికే ఒకటి రెండు సినిమాలు చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వస్తున్నాయి. కేవలం హీరోయిన్‌గానే కాకుండా మంచి పాత్రలతో వస్తే ఎలాంటి సినిమాలో అయినా నటించేందుకు ఓకే అన్నట్లుగా ఈమె ఉందట. అందుకే ఈ మధ్య వరుసగా ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది.ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలు...తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ ఫోటోలతో పాటు 'నిజం చెప్పండి.. నేను చూడ్డానికి కూల్‌గా ఉన్నానా లేదంటే గందరగోళంగా ఉన్నానా?' అంటూ ప్రశ్నిస్తూ ఈ అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలు చూసిన చాలా మంది చాలా కూల్‌గా అందంగా ఉన్నారు. మీరు లోపల ఎంత గందరగోళంగా ఉన్నారో తెలియదు, కానీ బయటకు మాత్రం చాలా అందంగా కూల్‌గా కనిపిస్తున్నారు అంటూ కొందరు కామెంట్ చేశారు. మొత్తానికి మధురిమ ఈ కొత్త ఫోటోలు ఆమెను మరోసారి వార్తల్లో నిలిచాయి. అంతే కాకుండా ఇండస్ట్రీ దృష్టిని ఆమె ఆకర్షించడంలోనూ సక్సెస్ అయిందని చెప్పాలి. చాలా కూల్ అండ్ స్టైలిష్ లుక్‌లో మధురిమ ఆకట్టుకుంది. అందమైన మధురిమ మరోసారి హీరోయిన్‌గా బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆమెకు మళ్లీ మునుపటి రోజులు వచ్చేనా అనేది చూడాలి.మధురిమ అందాల ఆరబోత

### అమెజాన్ ప్రైమ్ ఈవెంట్ లో పూజా హెగ్డే..

## ఫ్యాన్ నుంచీ ఊహించని ప్రశ్న!



కరోనా వచ్చిన తర్వాత థియేటర్ల కంటే ఓటీటీలకే ఎక్కువ ప్రయారిటీ లభిస్తోంది. ముఖ్యంగా థియేటర్లలో సినిమాలు చూడలేని చాలామంది ఓటీటీలలో సినిమాలు చూస్తూ వాటికి మంచి రేటింగ్ కూడా అందిస్తున్నారు . ఈ క్రమంలోనే అటు ఓటిటి ప్లాట్ఫార్మ్ కూడా మంచి మంచి సినిమాలు, సిరీస్ లతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది అటు ఓటిటి దిగ్గజం నెట్ ఫ్లిక్స్ భారీ చిత్రాలు, వెబ్ సిరీస్ లను ప్రకటించగా ఇటు అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా ఈ ఏడాది స్ట్రీమింగ్ కాబోయే సినిమాలు, వెబ్ సిరీస్ లను అనౌన్స్ చేసింది. ఈ మేరకు ఒక ఈవెంట్ ను కూడా నిర్వహించింది. ఇందులో చాలా మంది సెలబ్రిటీలు సందడి చేశారు.గతంలో మునుపెన్నడూ లేని విధంగా అతిపెద్ద కంటెంట్ స్లేట్ ను ప్రకటించింది. ప్రముఖ ఓటిటి ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ముంబైలో జరిగిన 'ప్రైమ్ వీడియో ప్రెజెంట్స్ 2026' ఈవెంట్ లో భాగంగా సుమారుగా 55 పైగా ఒరిజినల్ సిరీస్ లు, సినిమాలు, థియేటర్ మూవీస్ ను అధికారికంగా ఆవిష్కరించింది. అటు తెలుగుతోపాటు తమిళ్, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ ప్రాజెక్టులు విభిన్న జానర్లలో ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచడానికి సిద్ధమైపోయాయిఇకపోతే ఈ ఈవెంట్ కు సెలబ్రిటీలందరూ తమ ఇన్స్టాగ్రామ్ వేదికగా హైప్ క్రియేట్ పెంచిన విషయం తెలిసిందే. ఇక ఎట్టకేలకు ఆ ఈవెంట్ కూడా ఘనంగా నిన్న జరిగింది. అయితే ఈ కార్యక్రమంలో మెరిసిన కొంతమంది తారలు అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. వారిలో పూజా హెగ్డే కూడా ఒకరు. ఇకపోతే ఇక్కడ వైట్ , లైట్ స్కై బ్లూ కలర్ కాంబినేషన్లో తన డ్రెస్ తో అందరిని ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ఈవెంట్ కి హాజరవుతున్న క్రమంలోనే అక్కడున్న అభిమానులు, కెమెరామెన్స్ ఈమెను ఫోటోలు తీసే ప్రయత్నం చేశారు.. అయితే ఆ సమయంలో ఒక అభిమాని మిమ్మల్ని కలవాలి అని అడగగా ఆమె రండి అని పిలిచింది. అంతలోపే పెళ్లి అని అడగడంతో పెళ్ళా అంటూ హిందీలో అడుగుతూ నవ్వుకుంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయింది పూజా హెగ్డే.. ప్రస్తుతం

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022